
ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్, జూన్ 19 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్స్‌లో రాహుల్ గాంధీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడటం అతని వ్యక్తిత్వమని పేర్కొన్నారు. వెనుకబడిన వారికి అండగా ఉండాలనేది ఆయన దృక్పథమన్నారు. త్యాగం, వారసత్వం, పోరాటం ఆయన తత్వమని రాహుల్ అన్నారు. ఆయన తెలివైనవాడని.. భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి రేవంత్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సంపుటి: 2 | సంచిక: 70 | పేజీలు: 5 | వెల: రూ.3/- | గురువారం 20 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## కాశ్మీర్‌లో అంతర్జాతీయ యోగా డే

**దాల్ సరస్సు ఒడ్డున యోగా వేడుకలు**

**7వేలమందితో కలిసి యోగాలో పాల్గొననున్న ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ, జూన్ 19 (ప్రభాత ఉదయం): జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కాశ్మీర్‌లో జరుపుకోవాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. యోగాడేను ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా

..మిగతా 2లో

# శరవేగంగా తెలంగాణ అభివృద్ధి

**బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి**

**వ్యవసాయాభివృద్ధికి ఎప్పుడూ అండగా నిలవాలి**

**నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాల్లో ముందుండాలి**

**బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించిన డిప్యూటి సిఎం భట్టి**

**హరీష్ రావు వ్యాఖ్యలపై ఆగ్రహం**



హైదరాబాద్, జూన్ 19 (ప్రభాత ఉదయం): దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక

..మిగతా 2లో



## నలందా కొత్త క్యాంపస్ ప్రారంభం

### ఇది వారసత్వం, సంస్కృతికి చిహ్నం

**క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ**

పట్నా, జూన్ 19 (ప్రభాత ఉదయం): నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించిందని కొనియాడారు. బిహార్‌లోని రాజ్‌గిర్‌లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర వి.అర్లేకర్, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ ఈ కొత్త క్యాంపస్ భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోందన్నారు. అగ్ని కీలల్లో పుస్తకాలు కాలిపోవచ్చు కాని జ్ఞానం కాదని వివరించారు. ఐదో శతాబ్దంలో స్థాపించిన పురాతన నలంద విశ్వవిద్యాలయానికి అప్పట్లో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకొనేవారు. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. నలంద విశ్వవిద్యాలయం 800 సంవత్సరాల పాటు తన సేవలు అందించింది. 12వ శతాబ్దంలో దేశంలోకి వచ్చిన ఆఫ్ఘన్లు ఈ విశ్వవిద్యాలయాన్ని కూల్చివేశారు. అందులోని పుస్తకాలు, మాన్యుస్క్రిప్ట్‌లను తగులబెట్టారు. ఈ ప్రాంతాన్ని 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపదగా ప్రకటించింది.

## 21న హైదరాబాద్‌లో బొగ్గుగనుల వేలం

**డిప్యూటి సిఎం భట్టికి కేంద్రం ఆహ్వానం**



న్యూఢిల్లీ, జూన్ 19 (ప్రభాత ఉదయం): కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన సంబంధిత శాఖపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు దేశంలో కొత్త గనులను వేలం వేసేందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. అప్పట్లో ఒక్కో నగరంలో గనుల వేలం నిర్వహించిన ప్రభుత్వం మొట్టమొదటి సారిగా ఈనెల 21న హైదరాబాద్ కేంద్రంగా వేలం నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో వేలంపాటకు రాష్ట్రం నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హాజరు కావాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ సమాచారం అందచేసింది. కేంద్రం వేలానికి పెట్టిన గనుల్లో సింగరేణి సమీపంలోని శ్రావణపల్లి బొగ్గు గని కూడా ఉంది. అయితే అక్కడ 11.99 కోట్ల టన్నుల బొగ్గు గనుల నిల్వలు ఉన్నట్లుత భూ గర్భ సర్వేలో తేలింది. దీంతో ఈ గనిని ఎలాగైనా దక్కించుకునేందుకు సింగరేణి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో తొలిసారి గనుల వేలంలో ఆ సంస్థ పాల్గొంటోంది.

## ఆ ఇద్దరూ మన ప్రగతి రథచక్రాలు



**వారిద్దిరి వల్లనే దేశంలో ప్రగతి పరుగు**

**మన్మోహన్, మోడీలకు ఆదానీ కితాబు**

ముంబై, జూన్ 19 (ప్రభాత ఉదయం): ఇండియా 'అసాధారణ ప్రయాణం' వెనుక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ , 'హ్యాట్రిక్' ప్రధాని నరేంద్ర మోదీగణనీయమైన కృషి చేశారని భారతదేశ దిగ్గజ వ్యాపారవేత్త, అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ కొనియాడారు. 1991లో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు సరళీకరణ విధానం ప్రకటించంతో ఇండియా 'ఇన్‌ఫ్రాస్టక్చర్ స్టోరీ' మొదలైందని, అది గత దశాబ్దంలో 'టేకాఫ్' అయిందని చెప్పారు. ముంబైలో జరిగిన సీఆర్ఐఎస్ఐఎల్ కార్యక్రమంలో అదానీ మాట్లాడుతూ, భారత్ ఆసాధారణ ప్రయాణంలో

..మిగతా 2లో



## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు త్వరలోనే పాలసీ

**హైదారాబాద్ సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు**

**అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు**

**రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

ఖమ్మం, జూన్ 19 (ప్రభాత ఉదయం): గడిచిన పదేళ్లలో పత్రిక స్వేచ్ఛను హరించారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులను గత ప్రభుత్వం విపరీతంగా ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. గతంలో కేసిఆర్ జర్నలిస్టులతో హిప్నాటిజం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డి మాత్రమే జర్నలిస్టులకు మేలు చేశారని చెప్పారు. మార్పు కావాలని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న మనమే అన్ని సాధించుకుంటామన్నారు. యుద్ధ ప్రాతిపదికన జర్నలిస్టులకు భూములు స్వాధీనం చేస్తామని తెలిపారు. ఖమ్మంలో జర్నలిస్టులకు రెండు మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని వెల్లడించారు. హెల్త్ కార్డు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. అమరులైన జర్నలిస్టులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. జర్నలిస్టులపై దాడుల గురించి నియంత్రణ చట్టం రూపొందిస్తా మని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న

..మిగతా 2లో

## మక్కాలో మహా విషాదం

**645 మంది భక్తులు మృతి**



© Ashraf Amra/APA/ZUMA/picture alliance

మక్కా, జూన్ 19 (ప్రభాత ఉదయం): ముస్లింల పవిత్ర భూమి మక్కాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. హజ్ తీర్థయాత్రకు వచ్చిన లక్షలాది మంది యాత్రికుల్లో అధిక ఉష్ణోగ్రతను తట్టుకోలేక వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో భారీగా ప్రాణనష్టం సంభవించడంతో యావత్ ముస్లింలు భయాందోళనకు గురవుతున్నారు. మక్కాలో అధిక ఉష్ణోగ్రత వల్ల మొత్తం 645 హజ్ యాత్రికులు మరణించినట్లుగా సౌదీ అరేబియా మీడియా తెలిపింది. వీరిలో భారతదేశానికి చెందిన వారు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. హజ్ యాత్రకు వెళ్లిన వారిలో 68మంది భారతీయులు మృతి చెందినట్లుగా తెలుస్తోంది. మృతులతో పాటు మరో 2వేల మందికిపైగా అస్వస్థతకు గురై స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ సంవత్సరం దాదాపు 16 లక్ష మంది యాత్రికులు హజ్ యాత్రలో పాల్గొన్నారు. వీరంతా వివిధ దేశాల నుంచి వచ్చినట్లు సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులు తెలిపారు.

### వేడి గాలులు తట్టుకోలేక..

మక్కాలో విపరీతమైన వేడి కారణంగా 645 మంది హజ్ యాత్రికులు మరణించారు. బక్రీద్ నేపథ్యంలో హజ్ యాత్రకు పెద్ద సంఖ్యలో ముస్లింలు తరలివచ్చారు. అక్కడ 50 డిగ్రీల సెల్సియస్‌కు పైగా

..మిగతా 2లో



## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ బాధ్యతల స్వీకరణ

**ఇంద్రకీలాద్రి పండితుల వేదాశీర్వచనం**

అమరావతి, జూన్ 19 (ప్రభాత ఉదయం):ఏపీ డిప్యూటీ సీఎంగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉదయం10 గంటల 47 నిమిషాలకు బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజల తర్వాత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పవన్ కు ఇంద్రకీలాద్రి దేవస్థాన వేదపండితుల ఆశీర్వచనాలు అందించారు. బాధ్యతలు స్వీకరించగానే పలు ఫైళ్లపైన పవన్ సంతకాలు చేశారు. పవన్ కల్యాణ్ కు డిప్యూటీ సీఎంతో పాటుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. ఇందుకు సంబంధించిన అధికారిక పత్రాలపై ఆయన సంతకం చేశారు. దీంతో డీప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా కూడా ఆయన బాధ్యతలు స్వీకరించినట్టయింది.జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి విజయవాడ చేరుకున్న ఆయన క్యాంపు కార్యాలయంలోకి ఉప ముఖ్యమంత్రిగా తొలిసారి అడుగు పెట్టారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. పలు శాఖల అధికారులతో పాటు పలువురు మంత్రి, పవన్ సోదరుడు నాగబాబు అభినందనలు తెలిపారు.

# శరవేగంగా తెలంగాణ అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**

రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలని అన్నారు.అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు. పెట్టుబడి దారులకు పంచడం బీజేపీ విధానమని కీలక వ్యాఖ్యలు చేశారు. బడుగు బలహీన వర్గాలకు సంపదలో వాటా.. అధికారం లో వాటా ఉండాలి అనేది కాంగ్రెస్ విధానమని తెలిపారు. పెద్ద ప్రాజెక్టులు టెక్నికల్ నాలెడ్జి ఉన్న వాళ్ళు కట్టాలన్నారు. వాళ్ళు కాదు నేనే కడతా అని కేసీఆర్ కడితే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. పనిలేని వాళ్ళు కొందరు పనికి మాలిన మాటలు మాట్లాడతారి మండిపడ్డారు. పని లేక గాడిద పళ్ళు తోమారు అనే వాళ్ళు.. ఇప్పుడు అదే మాటలు మట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం గురించి నిపుణులు సలహాలు మేరకు పనులు చేస్తామన్నారు. మేము చేసిన అప్పులో.. అప్పుల కోసం కట్టినవే ఎక్కువ అన్నారు. 36 వేల కోట్లు అప్పులకు కట్టిన్నామని తెలిపారు. బడ్జెట్ లో పొందుపరిచిన మేరకు అప్పులు తెస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఎప్పుడు అనేది




చూస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా బడ్జె పెడతామన్నారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. దిగిపో అనాల్సిన పనేముంది అని మండిపడ్డారు. వెల్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తమ మొదటి ప్రాధాన్యమని భట్టి విక్రమార్క వివరించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. గత పదేళ్ళ పాలనను హరీష్ రావు మర్చిపోయారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంఘటనలు చూస్తే కడుపు తరుక్కుపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్డడే వ్యక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఇదిలావుంటే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ పండిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళజాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు రూ.వేల కోట్ల రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు.



# 21న తెలంగాణ కేబినెట్ భేటీ

హైదరాబాద్, జూన్ 19 (ప్రభాత ఉదయం): తెలంగాణ మంత్రివర్గ సమావేశాన్ని శుక్రవారం (జూన్ 21) నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. 21న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15లోగా రైతు పంట రుణాలను మాఫీ చేస్తామని గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ప్రభుత్వం నిర్ణయం మేరకు ప్రధానంగా ఇదే అంశంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇంకా రుణమాఫీకి సుమారు రూ.30 వేల కోట్లు అవసరం కానున్నట్లు సమాచారం. మరోవైపు, రైతు భరోసాకు మరో రూ.7 వేల కోట్లు కావాల్సి ఉందని తెలుస్తోంది. ఈ పథకాల అమలు కోసం అన్ని నిధుల సేకరణ ఎలా చేయాలనే అంశంపై మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీకి సంబంధించి ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పనపైన కూడా కేబినెట్ చర్చించనున్నట్లు తెలిసింది. ప్రభుత్వ ఉద్యోగుల డీఏలపై చర్చ ఉండకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.





# అసోంలో వరదపోటు


## 30 మంది మృతి

గౌహతి, జూన్ 19 (ప్రభాత ఉదయం):అస్సాంలో తీవ్రమైన వరదల కారణంగా ఇప్పటివరకు 30 మందికి పైగా మరణించారు. 15 జిల్లాల్లో 1.61 లక్షల మంది బాధితులయ్యారు. కరీంగంజ్ జిల్లా లోని బదర్‌పూర్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడడంతో ఒక మహిళ. ఆమె ముగ్గురు కుమార్తెలు, అలాగే మూడేళ్ల బాలుడు సహా ఐదుగురు వ్యక్తులు మరణించారు. గైనచోర గ్రామంలో మంగళవారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. గత మే నెలలో రెమాల్ తుపాను వల్ల కొండచరియలు విరిగిపడి పలువురు మరణించగా, ఇప్పటివరకు మొత్తం మరణాల సంఖ్య 30 కి చేరుకుంది. గైనచోర గ్రామ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడడంతో శిథిలాల నుంచి ఐదు మృతదేహాలను వెలికి తీసినట్టు కరీంగంజ్ జిల్లా ఎస్పి తెలిపారు. కరీంగంజ్ లో వరద నీటిలో 152133 మంది కొట్టుమిట్టాడుతున్నారు.

# ఆ ఇద్దరూ మన ప్రగతి రథచక్రాలు

**మొదటి పేజీ తరువాయి...**

1991 నుంచి 2014 వరకూ 'రన్‌వే' నిర్మాణానికి గట్టి ఫౌండేషన్ పడిందని, 2014 నుంచి 2024 వరకూ విమానం దూసుకెళ్లిందని అన్నారు. మన్మోహన్ సింగ్ అప్పటి వరకూ ఉన్న 'లైసెన్స్ రాజ్' విధానానికి తెరదించి ఆర్థిక సరళీకరణ విధానాన్ని తీసుకువచ్చారని, గత విధానంలో వ్యాపారులు పెట్టాలంటే ఎన్నో అనుమతులు అవసరమయ్యేవని, పెట్టుబడులు పెట్టాలన్నా, ధరలు నిర్ణయం విషయంలోనూ ఆంక్షలు ఉండేవని, సరళీకరణ విధానంతో ఆ అవరోధాలు తొలగాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో మౌలిక వసతుల కల్పనారంగంలో గణనీయమైన ప్రగతి సాధించామని అన్నారు. క్వాలిటీ ఆఫ్ గవర్నర్ ఇందుకు ఎంతో దోహదపడిందని, దేశ ముఖచిత్రమే మారిపోయిందని చెప్పారు. నేషనల్ ఇంటిగ్రేటెడ్ పైప్‌లైన్ (ఎన్ఐపీ)పై మాట్లాడుతూ, పబ్లిక్, ప్రైవేటు రంగం పెట్టుబడుల రెండిటి పార్టిసిపేషన్ ఇందులో కీలకమన్నారు. 2020-25కు ప్రాజె÷-టకెడ్ ఇన్వెస్టెమెంట్ రూ.111 లక్షల కోట్ల పైమాటేనని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎనర్జీ, లాజిస్టిక్స్, వాటర్, విమానాశ్రయాలు, సోషనల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వంటి 9,000 ఇన్‌ఫ్రాస్టుకర్చర్ ప్రాజెక్టులు కార్యరూపంలోకి వస్తాయన్నారు. ఎనర్జీ ట్రాన్సిషన్ స్పేస్‌లో అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే యోచనలో ఉందని గౌతమ్ అదానీ తెలిపారు. ఇండియా ఆర్థిక వృద్ధిలో గ్రీన్ ఎనర్జీ కీలక పాత్ర వహించనున్నట్టు చెప్పారు. కచ్ జిల్లాలో ఇప్పటికే తాము పునరుత్పత్తి ఇంధన పార్క్ ఏర్పాటు చేశామని తెలిపారు.



# కాశ్మీర్‌లో అంతర్జాతీయ యోగా డే

**మొదటి పేజీ తరువాయి...**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొననున్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ యోగా చేయనుండగా.. ఆ కార్యక్రమంలో దాదాపు ఏడు వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా.. యోగా డే సందర్భంగా మోదీ కశ్మీర్ లోయకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కశ్మీర్ ప్రజలతో మోదీకి మంచి అనుబంధం ఉంది. అందుకే ఆయన ఇక్కడికి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మోదీ రాక మాకెంతో గర్వకారణం. ఆ రోజు జరగబోయే కార్యక్రమంలో ఆయనతో పాటు 7 వేల మందికి పైగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం' అని మనోజ్ సిన్హా పేర్కొన్నారు. గత పదేళ్లలో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై యోగా ఎంతో గుర్తింపు పొందింది. ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల్లో 23.5 కోట్ల మందికి పైగా పాల్గొన్నారు. ఏటా యోగా చేసే వారి సంఖ్య పెరగడం హర్షణీయం. ఒత్తిడి లేని ప్రశాంతమైన జీవితం కోసం ప్రజలు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు' అని జమ్మూకశ్మీర్ ఎల్‌జీ వెల్లడించారు. కాగా.. జమ్మూకశ్మీర్‌లో ఇటీవల వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకు గురిస్తోంది. దీంతో ఈ నెల 29న ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సిన్హా పేర్కొన్నారు.



# బస్టాండ్‌లో పుట్టిన చిన్నారికి జీవిత కాలం ఉచిత బస్ పాస్ అందించిన సజ్జనార్

హైదరాబాద్, జూన్ 19 (ప్రభాత ఉదయం): ఇటీవల ఓ తల్లి పురిటినొప్పులతో కరీంనగర్ బస్టాండ్ లో ఓ చిన్నారికి జన్మనివ్వడం తెలిసిందే. ఆ చిన్నారికి ఆర్టీసీ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేందుకు యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆ చిన్నారికి లైఫ్ టైమ్ ఉచిత బస్ పాస్ ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బుధవారం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్టాండ్లలలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్ ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం నిర్ణయించింది. ఆ మేరకు ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా రాష్ట్ర ఆర్టీసీ లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్ ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. కరీంనగర్ బస్టాండ్ లో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం బుధవారం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్ లో సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ బుధవారం వారిని ఘనంగా సన్మానించారు.

### అసలేం జరిగిందంటే..

ఆదివారం (జూన్ 16న) కూమారి అనే గర్భిణీ భద్రాచలం వెళ్లేందుకు తన భర్తతో కలిసి కరీంనగర్ బస్ స్టేషన్ కు వచ్చారు. బస్ కోసం ఎదురుచూస్తున్న ఆమెకు అంతలోనే నొప్పులు ఎక్కువయ్యాయి. ఇది గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి గర్భిణీ గురించి సమాచారం ఇచ్చారు. ఆమెకు నొప్పులు ఎక్కువ కావడంతో ఆర్టీసీ మహిళా సిబ్బంది సాయం చేశారు. చీరలను అడ్డుపెట్టి కాన్పు చేశారు. నార్మల్ డెలివరీ చేయగా కుమారికికి ఓ ఆడపిల్ల పుట్టింది. అంబులెన్స్ లో తల్లీబిడ్డను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిని పరీక్షించిన వైద్యులు తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

### సకాలంలో స్పందించిన ఆర్టీసీ సిబ్బందిపై సజ్జనార్ ప్రశంసలు

సకాలంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి గర్భిణీకి కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, భవాని, రేణుక, స్రవంతి, రజనీ కృష్ణ, అంజయ్య సేవలను ఎండీ వీసీ సజ్జనార్ మెచ్చుకున్నారు. ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చడంతో పాటు ఆపద సమయంలో సేవాతర్పరతను సైతం ఆర్టీసీ సిబ్బంది చాటడం గొప్ప విషయమన్నారు. సకాలంలో స్పందించి గర్భిణీకి అండగా నిలిచి కాన్పు చేసి, భరోసా కల్పిస్తుండటాన్ని ప్రశంసించారు. ఆర్టీసీ సిబ్బందికి సన్మాన కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ కస్టడీ 3 వరకు పొడిగింపు

## వందకోట్లు డిమాండ్ చేసినట్లు ఆధారాలున్నాయన్న ఇడి

న్యూఢిల్లీ, జూన్ 19 (ప్రభాత ఉదయం): ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కోర్టు జూలై 3 వరకు పొడిగించింది. మద్యం కుంభకోణంలో అరెస్టయిన కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయనను కోర్టు ముందు హాజరు పరిచారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ రూ.100 కోట్లు డిమాండ్ చేసినట్లుగా ఆధారాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టుకు తెలిపింది. అరెస్టుకు ముందే ఆధారాలు సేకరించినట్లుగా పేర్కొంది. కేజ్రీవాల్ పీఎంఎల్ఏ కింద దాఖలు చేసిన ఛార్జిషీట్లలో ఆయన పేరు లేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదించారు. సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో సైతం కేజ్రీవాల్‌ను నిందితుడిగా పేర్కొన లేదన్నారు. కేజ్రీవాల్ కింది కోర్టులో బెయిల్ పిటిషన్ వేయవచ్చని మే 10న సుప్రీం కోర్టు ఆదేశాల్లో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో కేజ్రీవాల్ అరెస్టు సమయం వెనుక దురుద్దేశం ఉందన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు త్వరలోనే పాలసీ

**మొదటి పేజీ తరువాయి...**

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీని తీసుకు వస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదని విమర్శించారు. త్వరలోనే ఆ స్థలాలను హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారం, పది రోజుల్లోనే దానికి సంబంధించిన జీవో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అలాగే హైదరాబాద్లో మిగిలిపోయిన మిగతా జర్నలిస్టులకు, జిల్లాలు, మండలాల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీని తీసుక వస్తున్నామని చెప్పారు. గతంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవో ఆగిపోయిందని తెలిపారు. మరొక స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించామని ఆ పక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ప్రకటించారు. అక్రిడిటేషన్ల గడువు ఈ నెలాఖరు తో ముగుస్తున్నదని, మరో మూడు మాసాల పాటు గడువు పెంచుతున్నామని దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఒకటి వెలువడనున్నాయని మంత్రి పేర్కొన్నారు. వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్టాల్లో్ ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమి చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఐజేయూ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా

## వివరాలు ఉంటే ఇవ్వొచ్చు కదా

### విచారణ కోరిందే జగదీశ్వర్ రెడ్డి .. కెసిఆర్ తీరుపై భట్టి ఆగ్రహం

హైదరాబాద్, జూన్ 19 (ప్రభాత ఉదయం): జ్యుడీషియల్ విచారణను మాజీ సీఎం కేసీఆర్ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అధికారిని దిగిపో అనాల్సిన పనేముంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. కేసీఆర్ ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు.తెలంగాణ లో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్డడే వ్యక్తులను ఉక్కుపాదంతో అనిచివేస్తామన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్లో పెట్టదన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలి అభి అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు.

# స్నేహితులు చూపిన అభిమానం వెలకట్టలేనిది





టాక్స్ కన్సల్టెంట్ మాడపాటి కిషోర్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మిత్రులు

## ఘనంగా మాడపాటి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం) టాక్స్ ఆడిటర్ మాడపాటి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం రాత్రి ట్యాంక్ బోర్డు సచివాలయం ఆవరణలో స్నేహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.స్నేహితులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాడపాటి కిషోర్ కుమార్ కేక్‌ను కట్ చేశారు.అనంతరం స్నేహితులు పూల మాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మాడపాటి కిషోర్ కుమార్ కు పుట్టినరోజు సందర్భంగా అభినందనలు తెలిపిన తోటి స్నేహితులకు కతజ్ఞతాభివందనాలు తెలిపారు.ఎంతో ప్రేమ,అభిమానంతో శుభాకాంక్షలు తెలిపిన మిత్రుల అందరికీ పేరు పేరునా కతజ్ఞతలు తెలియజేశారు.మీరు చూపుతున్న అభిమానం వెలకట్టలేనిదన్నారు.కిషోర్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూరెడ్డి సాయి రెడ్డి,శీలం జగన్మోహన్ రెడ్డి,సూరెడ్డి కరుణాకర్ రెడ్డి,వ్యాపారవేత్తలు ఔరాది రమేష్,పట్లోల శ్రీధర్ రెడ్డి,ఎనుముల ధనుంజయ రెడ్డి, సూరెరెడ్డి సాయి కృష్ణారెడ్డి,మెక్కొండ ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




## జులై 15న మాసాబ్ ట్యాంక్ రాక్ చర్చ్‌లో పెంతుకోస్తు ఫ్రెష్ ఫైర్ సదస్సు

రాజేంద్రనగర్, జూన్19(ప్రభాత ఉదయం) : జంట నగరాలలోని పెంతుకోస్తు సంఘాలలో సేవకొలను, నాయకులను విశ్వాసులను ఉత్తేజపరచడానికి మరింత పరిశుద్ధాత్మతో సేవ జరిగించడానికి ప్రోత్సహిస్తూ జులై 15వ తేదీన మాసబ్ ట్యాంక్ రాక్ చర్చిలో పెంతుకోస్తు ఫ్రెష్ ఫైర్ అనే అంశంపై ఒక రోజు సభలు నిర్వహిస్తున్నట్లు రాక్ చర్చ్ సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ పి. దీవెన్ కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ఈ ప్రార్థనలు ఉంటాయన్నారు. ప్రార్థనలలో దైవ సందేశాలను పెంతుకోస్తల్ వరల్డ్ ఫెలోషిప్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, రాక్ చర్చి మినిస్ట్రీస్ చైర్మన్ బిషప్ సుదర్శన్ జ్యోతి కొమానపల్లి, రాజమండ్రిలోని రాక్ చర్చ్ ఆఫ్ ఇండియా చైర్మన్ బిషప్ జాన్ లాజరస్ పచ్చిగళ్ల అందజేస్తారన్నారు. ఈ సభలలో ప్రముఖ గాయకులు రెవరెండ్ ఎం యేసుపాల్, రెవరెండ్ జార్జ్ బుష్ లు ఆలపిస్తారన్నారు. పెంతుకోస్తు అనుభవం కలిగిన అనేకమంది దేవుని దాసులు ఈ సభలలో పాల్గొంటారన్నారు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ టి. రామ్ ప్రకాష్, డాక్టర్ టి. పద్మజ

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న పీజేటీఎసియూ శాస్త్రవేత్తలు




బుద్వేల్, జూన్19(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాల యంలోని కలుపు యాజమాన్య విభాగం దేశంలోనే అత్యుత్తమ పరిశోధన కేంద్రం అవార్డును దక్కించుకొంది. ఒరిస్సాలోని భువనేశ్వర్ లో జరుగుతోన్న అఖిల భారత కలుపు యాజమాన్య సంస్థ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వార్షిక సమావేశాల్లో, 2023-24 సంవత్సరానికి గాను హైదరాబాద్ కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి. రామ్ ప్రకాష్ , డాక్టర్ టి. పద్మజ లు ఒడిస్సా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి కె రౌల్, డైరెక్టర్ ఆఫ్ వీడ్ రీసెర్చ్ డాక్టర్ జె ఎస్ మిశ్రా, కటక్ లోని సీ ఆర్ఆర్ ఐ సంచాలకులు డాక్టర్ ఎ కె నాయక్ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. జబల్పూర్ కేంద్రంగా పనిచేస్తున్న అఖిల భారత కలుపు యాజమాన్య మరియు పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో 24 కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటిలో దేశంలోనే అత్యుత్తమ పరిశోధనలు నిర్వహించినందుకు గానూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కలుపు యాజమాన్య పరిశోధన విభాగం మొదటి స్థానంలో నిలిచి ఈ అవార్డును దక్కించుకుంది. ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును దక్కించుకోవడం పట్ల విశ్వ విద్యాలయ పరిశోధనా సంచాలకు డాక్టర్ పి. రఘురామి రెడ్డి, పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం సహ సంచాలకులు డాక్టర్ మల్లారెడ్డి శాస్త్రవేత్తలను అభినందించారు.

## భవిష్యత్ భారతానికి బలమైన నేత రాహుల్

### కౌన్సిలర్ కేఎస్ దయానంద్

### దేశ రాజకీయాల కోసం రాహుల్ గాంధీ కుటుంబం నెత్తురు చిందించింది..

### రాహుల్‌గాంధీ ఆశయ సాధన కోసం యువత పని చేయాలి..

### ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు..



కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ కు కేక్ తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు దయానంద్

రాజేంద్రనగర్,జూన్19(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ అగ్ర నేత,ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు బుధవారం గాంధీభవంలో ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్) ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ జన్మ దిన వేడుకల్లో నాంపల్లి నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై కోరని దయానంద్ తో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం స్వీట్లు,కేక్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కోరని దయానంద మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు.రాహుల్ గాంధీ భారతదేశ రాజకీయాలలో భవిష్యత్‌లో బలమైన నేతగా ఎదగబోతున్నారని కోరని దయానంద్ అన్నారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని కొనియాడారు. రాహుల్‌గాంధీ ఆశయ సాధన కోసం యువత పని చేయాలన్నారు.గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవ మరువలేనిదని కొనియాడారు.జాతీయ రాజకీయాలను రాహుల్ గాంధీ ప్రభావితం చేయబోతున్నారని దయానంద్ తెలిపారు.ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం పేదల పక్షాన ఉండి పోరాటాలు చేస్తామన్నారు.ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందన్నారు.కేంద్రంలో బిజెపి పార్టీ మతతత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని తెలిపారు.అభివృద్ధి,సంక్షేమం అనే మాటలను పక్కన పెట్టి మతోన్మాద నినాదంతో ముందుకెళ్తుందన్నారు.రాబోవు రోజుల్లో బీజేపికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ జన్మదిన వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న పీసీసీ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి

## భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కావాలి

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి

### ఉడంగడ్డ లో రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన మహిళ నాయకురాల్లు

రాజేంద్రనగర్, జూన్ 19(ప్రభాత ఉదయం) భావి భారత ప్రధాని గా రాహుల్ గాంధీని చూడాలని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోగల ఉడంగడ్డ పళ్ళచెరువులో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కుమారి అబ్బేసి సదా లక్ష్మీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకురాల్లు పాల్గొని రాహుల్ గాంధీ కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు తినిపించుకొని సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు శ్రీలత వనిత, సరిత, అనుసూయ, లలిత, జ్యోతి , బాలమణి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి ,శంకర్ లు

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయండి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే శంకర్ వినతి

షాద్ నగర్,జూన్ 19 (ప్రభాత ఉదయం):పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటామని,ప్రాజెక్టు పూర్తి కోసం కృషి చేస్తామని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట కొత్తూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధార్థ రెడ్డి తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ జి కృష్ణ

## విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించాలి

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం) విద్యార్థులు నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యంతో కూడిన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ధరూర్ నందు కళాశాలకు చేరుకున్న 450(ప్రథమ సంవత్సరం-200, ద్వితీయ సంవత్సరం -250)ఉచిత పాఠ్య పుస్తకాలను ప్రిన్సిపల్ కృష్ణ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. కృష్ణ విద్యార్థిని విద్యార్థులను ఉదేశించి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఈ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత విద్యను అందిస్తోంది కావున పదవ తరగతి ఉత్తర్ణులై న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ కళాశాల లో నే ప్రవేశం పొందగలరు. ఇంటర్ విద్యార్థులు ఈ పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకోని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాల కు,తల్లితండ్రులకు మంచి పేరు నూ తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.




## బుక్కులిస్తేనే టీసి, బోనఫైడ్స్ ఇస్తారంటా

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం)పాత పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు తిరిగి ఇస్తేనే టీసీలు,బోనఫైడ్ లు ఇస్తామంటూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు హుక్కుం జారీ చేస్తున్నారు. 2023-2024 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పాఠ్యపుస్తకాలు అందజేశారు. పది పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ వెళ్లే విద్యార్థులు తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో టీసిలు,బోనఫైడ్ ల కోసం దరఖాస్తు చేసుకోగ ప్రభుత్వం ఇచ్చిన పాత పాఠ్యపుస్తకాలు తిరిగి అందజేస్తే టిసిలు, బోనఫైడ్, ఇస్తామని ఉపాధ్యాయులు విద్యార్థులకు హుక్కుం జారీచేయడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. కొందరి విద్యార్థులపాఠ్య పుస్తకాలు చిరిగిపోవడంతో తేలేదని ఉపాధ్యాయులకు చెప్పడంతో రూ.2,500తో బుక్ సెంటర్ లలో కొనగోలు చేసి పాఠ్యపుస్తకాలు పాఠశాలకు తేవాలని ఉపాధ్యాయులు ఉచిత సలహా ఇస్తున్నారు. ఆర్థిక స్తోమత లేని విద్యార్థులు రూ.2,500 చెల్లించి పాఠ్యపుస్తకాలు కొనగోలు చేయలేమని తమ ఆవేధనను వెల్లడించారు. పాఠ్య పుస్తకాలు ఉన్నవారు తిరిగి ఇస్తున్నారు కాని లేని వారి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. దీనిపై గద్వాల ఎంఇఓ సురేష్ ను వివరణ కోరగా పాఠ్య పుస్తకాలు ఇస్తేనే బోనఫైడ్, టీసిలు ఇస్తామన్నా నిబంధనలు ఏమి లేవన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ సంవత్సరం పదో తరగతి చదివే విద్యార్థులకు ఉపయోగపడుతాయన్నా ఉద్దేశంతో విద్యార్థులను అడిగి ఉండవచ్చొన్నారు. కాని కచ్చితంగా పుస్తకాలు ఇస్తేనే టిసిలు, బొనఫైడ్ ఇస్తామని నిబంధనలు పెట్టలేదన్నారు. అంతే కాకుండా ఈ సంవత్సరం పాఠ్యపుస్తకాలు చాల తక్కువ వచ్చాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని పుస్తకాలు ఎవరికైనా ఉపయోగ పడుతాయో అని ఉద్దేశంతో అడిగిండొచ్చన్నారు. కచ్చితంగా పుస్తకాలు ఇస్తేనే టిసి బోనఫైడ్ ఇస్తామని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్న ఉపాధ్యయులపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ఉప్పల శ్రీనివాస్ రెడ్డి

### నూతన కార్యవర్గం ఎన్నిక



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం)ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు (నీటిపారుదల శాఖ) లో పనిచేస్తున్న వర్క్ చార్జుడు ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గద్వాల పట్టణంలో వర్క్ చార్జ్ డు ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈడిగోనిపల్లి వెంకట రాములు, కోశాధికారిగా రేవులపల్లి డి.కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులుగా పి.వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా గడ్డం వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా బి వెంకటేష్, వి రామకృష్ణ, ఎండి మున్వర్, చెన్నమ్మ, పి నర్సింహులు కార్యదర్శులుగా బోయ సవారన్న, చంద్రాయుడు, బి.నల్లయ్య, అయ్యన్న, ప్రభాకర్, లక్ష్మన్న, గట్టయ్య కార్యవర్గ సభ్యులుగా బి.అనిత, చాకలి తాయమ్మ, తెలుగు తాయమ్మ, మునిస్వామి, రంగన్న, మహాదేవప్ప, కృష్ణయ్య, ఖలీల్, సరస్వతమ్మ, సి. నర్సింహులు, ఎన్నికయ్యారు.



అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు

## బండ్లగూడ జాగీర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

బండ్లగూడ,జూన్19(ప్రభాత ఉదయం) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధి శ్రీనివాసనగర్ కాలనీలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ,శిశుమందిర్ ఎదురుగా ఉన్న ప్లాంట్ ను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు.ఈ సందర్భంగా మేయర్ లతా ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ ...అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజలకు శుద్ధి నీటిని అందించాలి: వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

### సంకిరెడ్డి పల్లెలో మిషన్ భగీరథ నిర్వాణ ను పరిశీలించిన కలెక్టర్
### పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్
### ప్రజలకు క్రమం తప్పకుండా నీటి సరఫరా అందించాలి
### విద్యార్థులకు క్రీడా వసతులు ఏర్పాటు చేయాలి
### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి


సంకిరెడ్డి పల్లె ప్రభుత్వ పాఠశాలలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి


మిషన్ భగీరథ నీటి సరఫరా ఎలా జరుగుతుంది అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొత్తకోట, జూన్ 19(ప్రభాత ఉదయం) ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా మిషన్ భగీరథ యాప్ సర్వేను పక్కాగా పూర్తి చేయాలని వనపర్తి జిల్లా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.బుధవారం వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆదర్శ్ సురభి కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డి పల్లి గ్రామాల్లో పర్యటించి మిషన్ భగీరథ సర్వే స్థితిగతులను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.సంకిరెడ్డి పల్లి గ్రామంలో మిషన్ భగీరథ సర్వే చేసే ప్రక్రియను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు.గ్రామంలో నీరు క్రమం తప్పకుండా సరఫరా అవుతున్నాయా లేదా అని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సిబ్బందికి సూచించారు.మిషన్ భగీరథ సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.సంకిరెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం లో భాగంగా ఏమేమి పనులు చేసారని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అవసరమయ్యే అన్ని కనీస సౌకర్యాలు తాగునీరు, మరుగుదొడ్లు పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.పిల్లల కోసం క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయాలని చెప్పారు. జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఎంపీడీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బదిలీ అయిన మహబూబ్ నగర్ ఎస్ పి హర్షవర్ధన్ ను సన్మానిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది

## మహబూబ్ నగర్ ఎస్ పి హర్షవర్ధన్‌కు ఘన వీడ్కోలు

### ఎస్ పి హర్షవర్ధన్‌ను ఘనంగా సన్మానించిన పోలీస్ అధికారులు, సిబ్బంది

మహబూబ్ నగర్,జూన్19(ప్రభాత ఉదయం):మహబూబ్ నగర్ ఎస్ పి హర్షవర్ధన్ కు బదిలీ అయిన సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు.జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్ లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ...జిల్లాలో 8నెలల కాలంలో సిబ్బంది సహకారంతో ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు చెప్పారు.ఈ ఘనత హెూంగార్డు దగ్గర నుంచి ఎస్పీ వరకు అందరికీ దక్కుతుందన్నారు.


నూతన కలెక్టర్ ఆదర్శ్ సురభి ను శాలువాతో సత్కరిస్తున్న జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి

## వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ ఆదర్శ్ సురభి సన్మానించిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

కొత్తకోట, జూన్ 19(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా నూతనంగా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్ సురభిని వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు తీనేటి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ఆదర్శ్ సురభిను సన్మానించిన వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ , కోశాధికారి పల్లెర్ల జగన్, గౌరవ సలహాదారులు, పులిమామిడి రమేష్ శెట్టి , ఏచ్చం పరమేశ్వర్ , అంగడి నరేందర్ , కట్టా సుబ్బయ్య లు ఉన్నారు.


లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## కళ్యాణ లక్ష్మి,షాదీ, ముబారక్ పథకాలు నిరుపేదలకు వరం

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, తహసిల్దార్ రాములు

రాజేంద్రనగర్,జూన్ 19(ప్రభాత ఉదయం) కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు నిరుపేదలకు వరంగా మారాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోకళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టి.ప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు.వివిధ ప్రాంతాలకు చెందిన 913 మంది లబ్ధిదారులకు రూ.1,14,05,908 కోట్ల కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతు మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు భారం కావొద్దనే ఈ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ఎవరు కూడా ఆందోళన చెందకుండా నిధానంగా దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు.మహిళలు ఈ కళ్యాణలక్ష్మి డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళ్యాణ లక్ష్మి,షాది ముబారాక్ వంటి పథకాలు పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.పేదల కోసం షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలను అర్హులైన ప్రజలు ఆస్వాదిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బొమ్మ రాములు,నాయబ్ తహసిల్దార్ క్రాంతికుమార్, రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్ గౌడ్,శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెంద్యాల సాయి మాలిక్, సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి,ప్రొఫెసర్ కోరని రవీందర్ ,లక్ష్మీ రాజ్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,ఫహీం, తదితరులు పాల్గొన్నారు.


భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న స్వామి జి

## వైభవంగా ప్రారంభమైన కోటిలింగేశ్వర వార్షిక బ్రహ్మోత్సవాలు

కొత్తకోట, జూన్ 19(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయ పదిహేడవ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మొదటి రోజు సంకల్పసిద్ధి కాలభైరవ పాశుపత హెూమాలు ,శ్రీశ్రీశ్రీ రాయచూరు కిల్లేర్ బృహన్మఠధీశ్వరులు 108 సావిర దేవర సంస్థాన మఠాధిప తుల ఆధ్వర్యంలో వీరశైవ మహేశ్వర వేదపండితులచే నిర్వహించారు . భక్తులు తమ స్వహస్తాలతో హెూమాలలో అధిక సంఖ్యలో పాల్గొని హెూమాలు చేశారు. ఆలయకమిటి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ ఆలయ గౌరవాధ్యక్షులు మల్లికార్జున స్వామి ఆలయ నిర్వాహకులు రుమాళ్ళవిశ్వనాథ్ రుమాళ్ళజగదీశ్వర్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


బ్రహ్మోత్సవాలలో హెూమం చేస్తున్న భక్తులు



## సాతం రాయి క్రికెట్ కప్ గెలుచుకున్న బంజారా యూత్

శంషాబాద్, జూలై 19( ప్రభాత ఉదయం) సాతం రాయి గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో బంజారా యూత్ అసోసియేషన్ విజేతగా నిలిచింది . మూడు రోజులపాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో వివిధ జట్లు పాల్గొన్నాయి. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సాతంరాయి గ్రామానికి చెందిన జట్టు టైటిల్ ని గెలుచుకున్నది. విజేత జట్టుకు స్థానిక కౌన్సిలర్ పోతుగంటి సునీత దయానంద్. స్థానిక నాయకుడు వినోద్ శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టుదలతో ఆడి విజయం సాధించిన జట్టు సభ్యులను అభినందించారు.

## భూదేవి హిల్స్‌కు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి

### అభివృద్ధికి ఆమడ దూరంలో భూతవిహిల్స్ ఉంది...
### భూదేవి హిల్స్ ను అభివృద్ధి పరచడంలో ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారు
### డిప్యుటీ కమిషనర్ కృష్ణయ్య కి వినతి పత్రం అందించిన కుమార్ యాదవ్



కూకట్‌పల్లి, జూన్ 19 (ప్రభాత ఉదయం) భూదేవి హిల్స్ కాలనీ కి డ్రైనేజి మరియు రోడ్లు వెయ్యాలని కూకట్ పల్లి జిహెచ్ఎంసి డిప్యుటీ కమిషనర్ కృష్ణయ్య ని బిజెవైఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ భూదేవి హిల్స్ కాలనీ ఏర్పడి దాదాపు 14 సంవత్సరాలు అవుతున్న నేటికీ కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నది అన్నారు. అల్విన్ కాలనీ డివిజన్, జగద్గిరి గుట్ట డివిజన్ ల మధ్యలో కాలనీ ఉండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు వచ్చి మాయమాటలు చెప్పడం గెలిచిన తరువాత మోసం చెయ్యడం ఆనవాయితీగా మారింది అన్నారు. కొంత మంది మెప్పుకోసం కార్పొరేటర్లు భూదేవి హిల్స్ కాలనీ ని అభివృద్ధి చెయ్యట్లేదు అన్నారు. కార్పొరేటర్లు వాళ్ళ స్వంత లాభం కోసం అభివృద్ధి చెయ్యకపోవడం దుర్మార్గం అని అన్నారు. కాలనీ ఇండ్లు ఎక్కువయ్యి కుటుంబాలు పెరగడంతో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇంటి ఆవరణలోనే డ్రైనేజి గుంతలు ఏర్పచుకుంటే దుర్వాసనతో అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. అలాగే రోడ్ల నిర్మాణం లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కావున కనీసం అధికారులైన స్పందించి డ్రైనేజి, రోడ్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు. కొంత మంది స్వార్థం కోసం కార్పొరేటర్లు గాని అధికారులు గాని కాలనీ అభివృద్ధిని నిర్వీర్యం చేస్తే ఆందోళనలు తప్పవని అన్నారు. ఇప్పటికైన వెంటనే జాప్యం చెయ్యకుండా కాలనీని అభివృద్ధి చెయ్యాలని అన్నారు.



## నులిపురుగుల నివారణ మాత్ర తప్పకుండా వేయించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం)ఆరోగ్యవంతమైన సమాజం కోసం విద్యార్థులకు ఈ నెల 20న నులిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండోజోల్ వేయించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, విద్యార్థులు ఒక లక్ష 53 వేల మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ హాస్టల్ లలో, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. 20వ తేదీన మిస్సయిన వారికి తిరిగి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భాద్యతగా ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలందరికీ వేయించాలని సూచించారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమాన్ని గ్రామాలలో విజయవంతం నిర్వహించాలని సూచించారు. వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి వర్షపు నీరు గుంతలలో నిలవకుండా చూడాలన్నారు. ప్రతిరోజు మురికి కాల్వలను శుభ్రం చేసి దోమలు ప్రబలకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ త్రాగునీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి అరికట్టాలన్నారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి జాతీయ నులి పురుగుల నిర్మూలన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి శశికళ, ఉప వైద్యాధికారి సిద్ధప్ప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నవీన్ క్రాంతి, డిఆర్డిఓ నర్సింగ్ రావు, డిపిఓ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజ్, షెడ్యూల్డ్ కులాలు బిసి సంక్షేమ శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, మత్స్యశాఖ అధికారి షకీలా భాను, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ప్రసాదరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, అలంపూర్, అయిజా మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.


పునరావాస కేంద్రాల మ్యాప్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ బిఎస్ సంతోష్

## పునరావాస కేంద్రాల్లో చేపట్టిన పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం)నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు లో భాగంగా వివిధ రిజర్వాయర్ల పరిధిలో నిర్వాసిత గ్రామాల ప్రజలకు నిర్మించిన పునరావాస కేంద్రాల్లో చేపట్టిన అన్ని పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో నిర్వాసితుల సౌకర్యార్థం పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటి హాల్స్ తదితర భవన నిర్మాణాలను నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఉన్న రిజర్వాయర్ల నీటి సామర్థ్యం, ఆయకట్టు వివరాలు, వివిధ ప్యాకేజీ పనుల ప్రస్తుత పరిస్థితి, ఇంకా ఎన్ని ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గట్టు ఎత్తిపోతల పథకం కు ఇప్పటిదాకా సేకరించిన భూముల ప్రస్తుత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఎస్ ద్వారా జిల్లాలోని ఆయకట్టుకు అనుకున్నంత స్థాయిలో నీటిని వినియోగించకపోవడానికి కారణాలు, తుమ్మిళ్ల రిజర్వాయర్ల ద్వారా ఎంత నీటిని ఆయకట్టుకు అందించేందుకు అవకాశం ఉందని అడిగారు. పిజెపి ద్వారా వర్షాకాలంలోవరద నీటిని ఎంత వరకు ఎత్తిపోతల పథకాలకు వాడుకునేందుకు అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో సాగవుతున్న ఆయకట్టు వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. అలాగే జిల్లాలోని ఆయా ప్రాజెక్ట్ ల భోగోళిక మ్యాప్ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. గుర్రంగడ్డ గ్రామం వద్ద కృష్ణా నదిపై నిర్మిస్తున్న వంతెన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు, ఈఈలు రహీముద్దీన్, వెంకటేశ్వరరావు, జుబేర్ అహ్మద్, విజయ్ కుమార్ రెడ్డి, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.